## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

ANNIVERSARY CELEBRATIONS 3rd ANNIVERSARY

సంపుటి: 03 సంచిక : 05 సోమవారం, జూలై 29, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## తెలంగాణకు కరెంటు వద్దా?

**ఎన్టీపీసీ నాలుగు సార్లు లేఖలు రాసినా ఎందుకు స్పందించరు?**

**మీ అలసత్వంతో 2,400 మెగావాట్ల విద్యుత్ ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి**

**సర్కారుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శ**

**రామగుండం ఎన్టీపీసీ-2 ప్రాజెక్టు పీపీఏకు ముందుకు రావటం లేదని వెల్లడి**

**కేంద్రం సహకరిస్తున్నా పట్టించుకోవటం లేదని ఆరోపణ**

న్యూఢిల్లీ, జూలై 28 : రామగుండం మెగా పవర్ ప్లాంట్ల పీపీఏపై ఎన్టీపీసీ ఎన్నిసార్లు లేఖలు రాసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తుపై రాష్ట్రానికే తొలి హక్కు ఉంటుందని, అయితే, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వంతో ఈ కరెంటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి తలెత్తవచ్చని హెచ్చరించారు. తెలంగాణకు విద్యుత్ అవసరం లేదా? అని ప్రశ్నించారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో

(మిగతా 2వ పేజీలో)

## 'సెంట్రలైజ్డ్ కిచెన్‌ల'తో మధ్యాహ్న భోజనం

**పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం కూడా**

**పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో.. తర్వాత రాష్ట్రమంతా అమలు**

**ఫౌండేషన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష**



హైదరాబాద్, జూలై 28 : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా సెంట్రలైజ్డ్ కిచెన్‌లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయాన్నే అల్పాహారం కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తోంది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టి, ఆ తర్వాత రాష్ట్రమంతా అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. హరే రామ-హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేయనుంది. అలాగే, వివిధ కంపెనీల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎసఆర్) నిధులను సైతం ఇందుకోసం వినియోగించుకోవాలని యోచిస్తోంది. ఈ మేరకు హరే రామ-హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ అయ్యారు. కొడంగల్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ పనులు పూర్తయిన వెంటనే..

(మిగతా 2వ పేజీలో)



## వైభవంగా లాల్‌దర్వాజా బోనాలు

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**బంగారు బోనం సమర్పించిన మంత్రులు పొన్నం, కొండా సురేఖ**

**అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**

చాంద్రాయణగుట్ట (హైదరాబాద్): చారిత్రక నేపథ్యం కలిగిన లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి 116వ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను తీసుకురాగా.. యువకులు పోతరాజు వేషధారణలో భక్తులను విశేషంగా అలరించారు. శివసత్తుల నాట్యాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. జోగినీలు మెట్ల బోనాలతో నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. తెల్లవారుజామున 3 గంటలకు జల్లి కదువా, 4 గంటలకు బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు మాజీ మంత్రి టి.దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అమ్మవారికి దేవీ మహాభిషేకాన్ని నిర్వహించి మొదటి బోనం సమర్పించారు. ఉదయం 7 నుంచి ప్రారంభమైన బోనాల సమర్పణ సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగింది. కాగా, ఉదయం 10 గంటల అనంతరం అమ్మవారి ఆలయానికి వీఐపీల తాకిడి ప్రారంభమైంది. వీరి రాక అధికం కావడంతో బోనం ఎత్తుకున్న మహిళలు కాస్త అసౌకర్యానికి గురవ్వాల్సి వచ్చింది. ఇక సాధారణ భక్తులు అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో ఎదురు చూడాల్సి వచ్చింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీ సమేతంగా వచ్చి అమ్మవారికి

(మిగతా 2వ పేజీలో)



## గోదావరి నదిలో గల్లంతైన యువకుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

**గోదావరి నదిలో కొనసాగుతున్న వరద ఉధృతి**

**కోనసీమ జిల్లా గంటిపెదపూడి వద్ద బోటు ప్రమాదం**

**నదిలో పడిపోయి విజయ్ అనే యువకుడి గల్లంతు**

కోనసీమ జిల్లాలో జరిగిన బోటు ప్రమాదంలో విజయ్ అనే యువకుడు గోదావరిలో గల్లంతయ్యాడు. విజయ్ స్వస్థలం పి. గన్నవరం గ్రామం. గంటిపెదపూడి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండగా, ఈ బోటు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరిలో గల్లంతైన యువకుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం ప్రకటించారు. గోదావరి నదిలో వరద ఉధృతి తగ్గేంతవరకు లంక గ్రామాల ప్రజలు, గోదావరి పరీవాహక ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.


## రేపు శ్రీశైలం 6 గేట్ల ఎత్తివేత!

**ప్రాజెక్టుకు 4.41 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో**

**జూరాల, సుంకేశుల నుంచి భారీగా వరద!**

**ఈసారి జూలైలోనే తెరుచుకోనున్న గేట్లు**

**నాగార్జున సాగర్‌కు 62 వేల క్యూసెక్కులు**





## జగన్ ఇంత పిరికితనమా.. సిగ్గు సిగ్గు

**జగన్ ఇంత పిరికితనమా.. సిగ్గు సిగ్గు**

**ప్రజాస్వామ్య హేళన దివాలాకోరుతనం..**

**ప్రజలను మోసం చేయడం మీకే చెల్లు**

**ఎమ్మెల్యే అంటే మెంబర్ ఆఫ్ మీడియా అసెంబ్లీ కాదు**

**ప్రతిపక్ష హోదాకే కాదు.. ఎమ్మెల్యేకీ అర్హులు కారు**

**అసెంబ్లీకి వెళ్లని మీరు తక్షణమే రాజీనామా చేయాలి: షర్మిల డిమాండ్**

అమరావతి, జూలై 28 : మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. 'సిగ్గు సిగ్గు... మాజీ సీఎం జగన్! ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం

(మిగతా 2వ పేజీలో)

# రేపు శ్రీశైలం 6 గేట్ల ఎత్తివేత!

## తెలంగాణకు కరెంటు వద్దా?

సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిన విషయాన్ని కేంద్రమంత్రి గుర్తు చేశారు. మొదటి విడతగా 800 మెగావాట్ల సామర్థ్యం గల 2 పవర్ ప్లాంట్లను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు వివరించారు. రూ.10,598.98 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ రెండు పవర్ ప్రాజెక్టుల్లో, మొదటి 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను గతేడాది అక్టోబరు 3న, రెండో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఈ ఏడాది మార్చి 4న ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారని పేర్కొన్నారు. ఈ 1600 మెగావాట్ల ప్రాజెక్ట్‌లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 85 శాతం తెలంగాణ అవసరాలకే వినియోగిస్తున్నారని తెలిపారు. మిగిలిన 2400 మెగావాట్ల ప్రాజెక్టును సైతం త్వరగా పూర్తి చేయాలని కేంద్ర భావిస్తోందని, దీనికోసం ఎన్టీపీసీతో తెలంగాణ ట్రాన్స్‌కో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్టీపీసీ గతేడాది అక్టోబరు 5న, ఈ ఏడాది జనవరి 9, జనవరి 29, ఏప్రిల్ 29 తేదీల్లో నాలుగు లేఖలు రాసినట్టు వివరించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. దీంతో రామగుండం ఎన్టీపీసీ-2 ప్రాజెక్టు నుంచి విద్యుత్ కొనుగోలు చేసే ఆసక్తి తెలంగాణ ప్రభుత్వానికి లేదని తాము భావించాల్సి వస్తుందని, అటువంటి సందర్భంలో, ఆ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తి అయ్యే కరెంటును దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు అనుమతి ఉంటుందని కూడా ఎన్టీపీసీ తన లేఖల్లో స్పష్టం చేసిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో 2030 నాటికి విద్యుత్ డిమాండ్ రెట్టింపు కాబోతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌పై తొలి హక్కు తెలంగాణ ప్రజలదేనన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కరెంటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దీంట్లో భాగంగానే తెలంగాణలో కూడా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని భావిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదన్నారు.

## 'సెంట్రలైజ్డ్ కిచెన్‌ల'తో మధ్యాహ్న భోజనం

ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 28 వేల మంది విద్యార్థులకు రోజూ ఉదయం అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలని సూచించారు.

**నూతన గవర్నర్ జిష్ణుకు స్వాగతం**

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మకు ప్రజల తరఫున స్వాగతం పలుకుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ 'ఎక్స్'లో సీఎం పోస్ట్ చేశారు.

**మన సంస్కృతిని కాపాడుకుందాం: సీఎం రేవంత్**

వేల ఏళ్ల నాటి సంస్కృతి-సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రపంచపటంలో తెలంగాణ తన ప్రత్యేకతను నిలుపుకొంటోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్ షాహీలు తదితరులు ఈ ప్రాంతాన్ని పరిపాలించి తమదైన వారసత్వ సాంస్కృతిక ముద్రను వేశారని తెలిపారు. ఆదివారం కుతుబ్‌షాహీ టూంబ్స్‌లో సాంస్కృతిక శాఖ, ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పునరుద్ధరణ ప్రాజెక్ట్ పనుల ముగింపు కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందల, వేల ఏళ్ల నాటి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో నిండిన తెలంగాణ సమ్మిళిత సంస్కృతిని కాపాడుకోవాలన్నారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు, పాయిగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు చారిత్రక అద్భుతాలని చెప్పారు. శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా-జమునా తెహజీబ్'గా బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని, సహజీవనానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. శతాబ్దాల క్రితం నాటి కుతుబ్‌షాహీ సమా?ధులను శిథిలావస్థ నుంచి పరిరక్షించేందుకు 2013లో ఆగాఖాన్ ట్రస్ట్ చేపట్టిన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం విశేషమన్నారు. సుమారు 106 ఎకరాల విస్తీర్ణంలోని నిర్మాణాలను గుర్తించి, వాటికి పూర్వవైభవాన్ని చేకూర్చిన ఆగాఖాన్ ట్రస్ట్ ప్రతినిధులను, సాంకేతిక నిపుణులను రేవంత్‌రెడ్డి అభినందించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రపంచ పర్యాటకులకు తెలంగాణను ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. గోల్కొండ టూంబ్స్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసిన ఆగాఖాన్ ట్రస్ట్‌కే వాటి నిర్వహణ బాధ్యతలూ అప్పగించాలని కోరారు.



## వైభవంగా లాల్‌దర్వాజా బోనాలు

పట్టు వస్త్రాలు సమర్పించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బంగారు బోనం సమర్పించారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, కె.లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వెంకటరమణారెడ్డి, రాజ్‌ఠాకూర్, లక్ష్మణ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

**ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

చార్మినార్ (హైదరాబాద్): భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉంటున్నారని.. రాబోయే రోజుల్లో కూడా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయన ప్రభుత్వం తరఫున చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ఏడాది వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారని, ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడాలని, పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. కాగా, అఖిలపక్ష నిర్ణయానికి అనుగుణంగా పాత డిజైన్‌తో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రిని నిర్మిస్తామన్నారు. పాత బస్తీ స్థితిగతులను మార్చేందుకు మెట్రోను విస్తరిస్తున్నామ న్నారు. మేడిగడ్డ బరాజ్ కుంగడంలో కుట్ర ఉందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది కేటీఆరేనని గుర్తు చేశారు.

నిరుటి ఇబ్బందికర పరిస్థితి మళ్లీ తలెత్తకుండా చేస్తూ.. వానాకాలం పంటలకు ఊపిరి పోస్తూ.. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ దిగువకు పరుగులు పెట్టనుంది. జూలై నెలలోనే బిరబిరా తరలివస్తూ.. నాగార్జున సాగర్‌ను చేరనుంది. గత ఏడాది తక్కువ వర్షపాతం నమోదు కావడంతో శ్రీశైలం గేట్లు తెరుచుకోలేదు. ఈసారి ఊహించని వరదతో రావడంతో ప్రాజెక్టు కళకళలాడుతోంది. రెండు రోజుల్లో డ్యాం పూర్తిగా నిండే అవకాశం ఉంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి ఉధృతి పెరుగుతుండడంతో జలాశయం గేట్లను ఎత్తేందుకు ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు 6 గేట్లను ఎత్తనున్నారు. కాగా, శ్రీశైలానికి జూరాల, సుంకేశుల నుంచి 4,41,222 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. జూరాల నుంచి 3,60,483 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. ఈ ప్రాజెక్టు 41 గేట్లు ఎత్తారు. సుంకేశుల ద్వారా 1,46,746 క్యూసెక్కుల వరద వస్తోంది. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం మట్టం 885 అడుగులకు గాను 873.40 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ 215.807 టీఎంసీలకు 156.38 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 62,847 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ నీటి మట్టం 510.30 అడుగులకు (132.00 టీఎంసీలు) చేరింది. కుడి కాలువ ద్వారా 5,882, ఎస్ఎల్‌బీసీ ద్వారా 400 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మరోవైపు, ఆల్మట్టికి 2,68,222 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 3.25 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయానికి 3.20లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 30 గేట్లు ఎత్తి 3,27,366 క్యూసెక్కులను విడిచిపెడుతున్నారు. కాగా, తుంగభద్ర జలాశయానికి 1,27,100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా 33 గేట్లను ఎత్తి 1,50,798 క్యూసెక్కులను దిగువకు పంపిస్తున్నారు. ఈప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 105 టీఎంసీలకు గాను 98.21 టీఎంసీలకు చేరడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు వదులుతున్నారు. కాగా, మూసీలోకి వరద చేరుతుండడంతో 645 అడుగులు పూర్తి సామర్థ్యం కాగా.. 643.20 అడుగులకు చేరుకుంది.

**మేడిగడ్డకు తగ్గిన వరద**

కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డకు వరద క్రమంగా తగ్గుతోంది. ఆదివారం 4.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. 85 గేట్లను ఎత్తి దీన్నంతటినీ దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి 5.50 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. అన్నారంలోకి 8,147, శ్రీరాంసాగర్‌లోకి 20 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.730 టీఎంసీల మేర నీళ్లు ఉన్నాయి. 20,643 క్యూసెక్కుల వరద



వస్తోంది. పెద్దపల్లి జిల్లా నంది పంప్‌హౌస్, కరీంనగర్ జిల్లా గాయత్రి పంప్‌హౌస్ నుంచి 12,600 క్యూసెక్కులను మధ్య మానేరుకు తరలిస్తున్నారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం పట్టింది. శనివారం అర్ధరాత్రి 12 గంటలకు 53.9 అడుగులకు చేరిన నీటిమట్టం ఆదివారం ఉదయం 7.30 గంటలకు 52.9 అడుగులకు పడిపోవడంతో మూడో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఆదివారం రాత్రి 47 అడుగులకు పడిపోవడంతో రెండో ప్రమాద హెచ్చరికను కూడా ఉపసంహరించారు. సోమవారం నాటికి మరింత తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం అశోకనగర్ కొత్తకాలనీ, ఏఎంసీ కాలనీలు ఇంకా నడుం లోతు నీళ్లలోనే ఉన్నాయి. 106 కుటుంబాలకు చెందిన 343 మంది పునరావాస కేంద్రంలోనే ఉన్నారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం కరివారిగూడెం గ్రామానికి చెందిన పశువుల కాపరి రమావత్ వెంకటేశ్వర్లు (60) పెద్ద వాగులో పడి మృతిచెందాడు.

**నిజామాబాద్, ఆదిలాబాద్‌ను వీడని ముసురు**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను ముసురు వర్షాలు వీడడం లేదు. ఆదివారం సగటున 3.68 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లాలోనూ పది రోజూ వర్షం కురిసింది. కుమరంభీం ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తారు. 6 రోజుల పాటు నిలిపివేసిన ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలోని బొగత జలపాతం సందర్శనను పునరుద్ధరించారు.

## జగన్ ఇంత పిరికితనమా.. సిగ్గు సిగ్గు

మీ అజ్ఞానానికి నిదర్శనం' అంటూ షర్మిల మండిపడ్డారు. ఆదివారం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. 'అసెంబ్లీకి పోననడాన్ని మించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడవు, వినపడవు. మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు జగన్. కానీ మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది. అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాలాకోరుతనం. ఎమ్మెల్యే అంటే మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ... మెంబర్ ఆఫ్ మీడియా అసెంబ్లీ కాదు. ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా లేక మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా? ఐదేళ్ల పాలన అంతా అవినీతి, దోపిడీ అని, రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారని, నిండు సభలో అధికారపక్షం శ్వేతపత్రం విడుదల చేస్తుంటే... తాపీగా ప్యాలెసలో కూర్చుని మీడియా మీట్లు పెట్టడానికి కాదు ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది. ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా? అసెంబ్లీకి పోనని చెప్పే మీరు, ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అర్హులు కారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, అసెంబ్లీకి పోను అంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదు. ఎమ్మెల్యేగా ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది' అని షర్మిల పేర్కొన్నారు.





## బెయిల్ పిటిషన్లలో జడ్జిలకు కామన్ సెన్స్ అవసరం

### ::: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

బెంగళూరు, జూలై 28 : బెయిల్ పిటిషన్ల విచారణ సందర్భంగా న్యాయమూర్తులకు కామన్ సెన్స్ అవసరమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. కొన్ని ముఖ్యమైన కేసుల్లో ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వారు బెయిల్ మంజూరు చేయకుండా సేఫ్‌గా తప్పుకోవడానికే ఇష్టపడుతున్నారని వ్యాఖ్యానించారు. అయితే ప్రతి కేసునూ నిస్సందేహంగా పరిశీలించడానికి ధృడమైన ఇంగిత జ్ఞానం కావాలని పేర్కొన్నారు. బెంగళూరు లా యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'కంపారిటివ్ ఈక్వాలిటీ అండ్ యాంటీ డిస్క్రిమినేషన్' అనే అంశంపై ఆదివారం జరిగిన సదస్సులో న్యాయవాదులు, విద్యార్థులను ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. ట్రయల్ కోర్టుల్లో బెయిల్ పొందాల్సిన వ్యక్తులు అక్కడ సాధ్యం కాకపోవడంతో హైకోర్టులకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. అక్కడా బెయిల్ లభించకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఈ జాప్యం వలన ఏకపక్ష అరెస్టులను ఎదుర్కొంటున్న వారికి మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదని చెప్పారు. ప్రతిపక్షాల ముఖ్యులు, కార్యకర్తలు, విద్యావేత్తలు, జర్నలిస్టులను నిర్బంధించడం ద్వారా రాజకీయ ప్రేరేపిత విధానంలో ప్రభుత్వ అధికారులు ప్రవర్తించినట్టు కనిపిస్తోందని అన్నారు.





## మీరాలం మండి శ్రీ మహాంకాళేశ్వర అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి జూపల్లి

జనసముద్రం న్యూస్ : మీరాలం మండి శ్రీ మహాంకాళేశ్వర అమ్మవారికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మంత్రి జూపల్లికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా ఆశీస్సులు కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ కాంగ్రెన్ నాయకులు జయరాములు, ఆలయ కమిటీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందించిన పాల భాస్కర్ గాయపాక

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:


జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యముతో చిలుగురాజు సత్యమ్మ స్వర్గస్తులైనారు.కావున కీర్తిశేషులు గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పాల భాస్కర్ గాయపాక వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేయ డం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిలుగురాజు లింగయ్య, చిలుగురాజు చంద్రయ్య, చిలుగురాజు పెద్ద లక్ష్మయ్య,మాదారం అంజయ్య, చిలుగురాజు జంగయ్య, చిలుగురాజు గణేష్,టంగుటూరి గణేష్,చిలుగురాజు మల్లేష్, చిలుగు రాజు సతీష్, చిలుగురాజు రాజు,చిలుకరాజు భాస్కర్,మాదారం శివ,చిలుగురాజు శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శారదా కాన్వెంట్ స్కూల్ ఉపాధ్యాయులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 28,

తెలంగాణ రాష్ట్ర ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశ్వర శర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికైన మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఉన్న శారదా కాన్వెంట్ స్కూల్ కి చెందిన కోమటి కృష్ణవేణి లను ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా శారదా కాన్వెంట్ ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.




## ముదిగొండ కాల్పుల్లో అమరులైన వీరులకు జోహార్లు అర్పిస్తున్నాం :- జడ్పీ చైర్మన్ కమల్ రాజు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 28,

జూలై 28, 2007న ముదిగొండలో ఇళ్ల స్థలాల కోసం పేదలు శాంతియుతంగా చేస్తున్న పోరాటంలో.. ప్రభుత్వ దమన కాండలో ఏడుగురు సీపీఎం కార్యకర్తలు పోలీసు కాల్పుల్లో అమరులై నేటికి 17ఏళ్లు పూర్తైతున్న సందర్భంగా వారికి జడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు వారిని స్మరించుకొని నివాళు అర్పించారు.ఏడుగురు అమరవీరులు తమ జీవితాలను త్యాగం చేసి పోరాట స్ఫూర్తిని తమరందరికీ అందించారు అని అన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా ఈ రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరంతరం పోరాటం కొనసాగిస్తాం అని పేర్కొన్నారు



## మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులతో ఎమ్మెల్యే సమావేశం పట్టణంలో దోమల నివారణ,డ్రైనేజీ సమస్యలు నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

జన సముద్రం న్యూస్,మిర్యాలగూడ, జులై 28 పట్టణంలో డ్రైనేజ్ సమస్యలు అధికంగా ఉన్న వార్డు లలో ప్రతిరోజూ శుభ్రపరచాలని, ఎప్పటికప్పుడు సానిటైజేషన్ చేస్తూ దోమలను పూర్తిగా కట్టడి చేసి డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలను పూర్తిగా కట్టడి చేయాలని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులకు సూచించారు.అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం “నేను నా మిర్యాలగూడ” కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమం, వన మహోత్సవం,78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## గోదావరి వరదలు 75 అడుగులు వచ్చినా భద్రాచలం దివ్య క్షేత్రానికి ఇతర మండలాల ప్రజలకు వరద ముంపు వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

### తెలంగాణ వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు.



జనసముద్రం జూలై 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.గోదావరి వ'రదలు 75 అడుగులు వచ్చినా భద్రాచలం పట్టణానికి మరియు ఇతర మండలాలకు వరద ముంపు వాటిల్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం భద్రాచలంలోని గోదావరి వరదల ప్రదేశాలను మరియు నూతనంగా నిర్మిస్తున్న కరకట్టను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోదావరి వరదల సమయంలో సరైన కరకట్ట లేకపోవడం వలన భద్రాచలం పట్టణం, గ్రామాలు ముంపునకు గురి అవుతున్నాయని, ప్రజలు ఎన్నోమార్లు విన్నవించుకున్నారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు భద్రాచలం పర్యటనకు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, గోదావరి వరదలు భద్రాచలం పట్టణంలోకి రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో కూనవరం రోడ్డులో యుద్ధ ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపడుతున్నామని, ప్రస్తుతానికి ఈ యొక్క రోడ్డును మూసివేయడం జరిగిందని వచ్చే సంవత్సరానికి పూర్తిస్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేస్తామని, ప్రస్తుతం 30 గ్రామాలకు లక్ష్మీపురం ద్వారా రోడ్డును పునర్ద రిస్తున్నామని, జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్ దగ్గరుండి అన్ని పనులు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్రాలోకి వెళ్లిపోయినాయని, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రత్యేక సమావేశమై ఆ ఐదు గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలుపుతామని అన్నారు. ప్రస్తుతం గోదావరి వరద 53 అడుగులు దాటి మూడో ప్రమాద హెచ్చరిక నడుస్తున్నదని, చుక్క నీరు%జ% భద్రాచలం పట్టణంలోకి రాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రస్తుతం వరద నీరే కాకుండా వర్షపు నీరు కూడా కాలనీలలోకి వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గోదావరి వరదల వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం అన్ని మండలాలలో మరియు ముంపు మండలాలలో కరెంటు సమస్య రాకుండా చర్యలు తీసుకున్నామని, వరదలకు రోడ్లు కట్ కాకుండా మండలాలలోని అప్రోచ్ రోడ్లను వరదల సమయంలో మూసివేసి వరదలు తగ్గగానే మరల రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వరదల వలన రైతుల పంట పొలాలలో నీరు ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు ,యూరియా, డిఏపి ,విత్తనాలు అందించడానికి సిద్ధంగా ఉంచామని, వైద్యశాఖ పరంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకున్నామని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకున్నామని, అన్ని పీహెచ్సీలలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామని, ప్రజలకు వైరల్ ఫీవర్స్ గాని, విష జ్వరాలు గానీ ప్రబలకుండా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి పరీక్షలు జరిపి సరిపడ మందులు అందజేస్తున్నారని అన్నారు. సివిల్ సప్లై ద్వారా పునరావాస కేంద్రాలకే కాక వరద ముంపు 07 మండలాలకు అడ్వాన్సుగా 4వేల క్వింటాళ్ల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని, పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళల ద్వారా మంచి ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని అన్నారు. పంచాయతీరాజ్ రోడ్లు స్కూల్ భవనాలు మరియు ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆ శాఖలకు సంబంధించిన అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. వరద అనేది చెప్పి రాదని ఏ సమయం కైనా వరద పెరగవచ్చనే ఆలోచన మనసులో అనుకొని ఆ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఏ సంఘటన జరిగినా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని రావాలని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన అధికారులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, ఏ ఎస్ పి అంకిత్, ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో జరుగు నేడు రేపు సిపిఎం బస్సు యాత్ర సిపిఎం డిమాండ్



ఖానాపూర్ నియోజకవర్గం, జులై 28, (జన సముద్రం న్యూస్)నేడు రేపు సిపిఎం బస్సు రూట్ మ్యాప్ బస్సు యాత్ర విజయవంతం చేయాలని, బిజెపి మోడీ ప్రభుత్వం వేసిన బొగ్గు బ్లాక్ ల వేలంపాటను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ లను సింగరేణి కే ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ఉదయం 6 గం.లకు బొగ్గు బావుల వద్ద గేట్ మీటింగ్ లు సమావేశాలు, కాసిపేట 2 కెకె కా, భూపాల్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుసిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, రాజేందర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులతో నిర్వహిస్తామన్నారు. కెకె 5 కా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య తెలిపారు. కా దూలం శ్రీనివాస్ సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, ఎస్ వెంకట స్వామి కమిటీ ఉదయం10:30 గం.లకు భారత రాజ్యంగ నిర్మాత ప్రభుత్వ రంగమే ప్రజా సంక్షేమానికి పునాదని చాటి చెప్పారు. డా బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలను వేశారు.ఉదయం:11 గం.లకు బెల్లంపల్లి పట్టణం మార్కెట్ సెంటర్ డవఅంబేద్కర్ విగ్రహం వద్ద సభ ప్రారంభమవుతుందన్నారు యాత్ర బృందం, కా ఎస్ వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కా భూపాల్, కా పైళ్ళ అశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం కా చుక్క రాములు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులున్త ఇది మధ్యాహ్నం 12:30 గం.లకు సోమగూడెం ఎక్స్ రోడ్. మందమర్రి 1 గం.లకు చేరుకుంటుంది. 2:30 గం.లకు ప్రెస్ మిట్ మార్కెట్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ బస్తీల్లో పర్యటిస్తారు, 4 గం.లకు రామకృష్ణ పూర్ బస్తిలల్లో పర్యటన జరుపుతారు. సా 5 గం.లకు ఆర్ కె పి సూపర్ బజార్ వద్ద కార్నర్ మీటింగ్ జరుగును. రెండవ రోజు 30న ఉదయం 6:30 గం.లకు బొగ్గు బావులపై గేట్ మీటింగ్ లు ఆర్కె 7 కా ఎస్ వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్ సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు నిర్వహిస్తారు. ఎస్ఆర్పి మూడు కా భూపాల్కా పైళ్ళ అశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, కా జి ప్రకాష్ సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కమిటీ ఉదయం 9 గం.లకు అర్కె 6 ఏరియాలో కార్నర్ మిటంగ్, 10 గం.లకు శ్రీరాంపూర్ చెట్టు వద్ద కార్మికుని విగ్రహానికి పూలమాలలు వేస్తారు. 11 గం.లకు ప్రెస్ మిట్ సిసిసి ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గం.ల వరకు బస్తీలల్లో కార్నర్ మీటింగ్ లు కొనసాగిస్తారు. సాయంత్రం 4 గం.లకు సీసీసీ ఎక్స్ రోడ్ వద్ద డా బిఅర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు అనంతరం సభ ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితి కా చేరుపల్లి సీతరాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ హాజరుకానున్నారని, సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ కార్యదర్శి సంకె రవి తెలిపారు.



## శ్రీనివాస చిల్డ్రన్ నీలిమ ఉచిత హెల్త్ క్యాంపు

జన సముద్రం యాదాద్రి జిల్లా ప్రతినిధి:

శ్రీనివాస చిల్డ్రన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నీలిమ హాస్పిటల్ హైదరాబాద్ వారీ ఉచిత హెల్త్ క్యాంప్ స్థానిక కుమ్మరీ వాడ వినాయక గుడి వద్ద నిర్వహించినారు షుగర్ మరియు బిసి థైరాయిడ్ వ్యాధులకు టెస్టులు చేసిఉచితంగా మందులు ఇచ్చినారు చిన్నపిల్లల డాక్టర్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రమోద్ కుమార్ ఈ క్యాంపును 19వ వార్డు కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ ,మాజీ కౌన్సిలర్ తాడురు బిక్షపతి తాడు నరసింహ తాడురు కిష్టయ్య తాడూరు చంద్రయ్య తాడూరు మల్లేష్ చిన్నగారి బు నరసింహ చిన్న బలరాం రమేష్ దాసరి కుమార్ నరాల శంకర్ నరాల పాండు ఎంకే శ్రీధర్ బాల్ శంకర్ క్రిష్ణ కృష్ణ కుమార్ శ్రీనివాస హాస్పిటల్ ఎండి తాడురు నరోత్తమ్ తదితరు పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండల కేంద్రంలోని భూపాలపట్నం గ్రామంలో నివసిస్తున్న పులి అంజయ్య అనారోగ్యం తో సౌదీ లో చనిపోగా ఇక్కడికి తీసుకు వచ్చి దహన సంస్కారాలు చేయడం జరిగింది. అతనితొ పాటుగా కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులైన చిన్న నాటి స్నేహితులు 53580/- రూపాయిలు జమచేసి వారి కుటుంబ సబ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, మిత్ర బృందం ఆరెల్లి చంద్ర శేఖర్ గౌడ్, పచ్చునూరి తిరుపతి, మునిగాల రవీందర్, తాటిపెల్లి శివ, మాచర్ల ఆశీర్వాదం, సామల తిరుపతి, దేవసాని మార్కండేయ, శాఖల్ల నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ “ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరైన మూసా అలీ ఖాన్

జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, జులై 28 :బిచ్చగాడు సినిమా ప్రపంచవ్యాప్తంగా రికార్డులు సృష్టించిన హీరో విజయ్ ఆంటోని నటించిన “తుఫాన్” ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ హైటెక్ సిటీ అవాసా హెూటల్ లో ఘనంగా జరిగింది. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో విజయ్ ఆంటోని మరియు బాహుబలి సినిమాలో నటించిన కట్టప్ప సత్య రాజ్ తో పాటు తుఫాన్ సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నుంచి సినీ నటులు మూసా ఆలీ ఖాన్ హాజరయ్యారు. మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ.. ఆగష్టు 2వతేదీఈ చిత్రం విడుదల అవుతుందని బిచ్చగాడు రికార్డులు తిరగరాస్తుందని హీరో విజయ్ ఆంటోని, చిత్ర యూనిట్, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.



## యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం

జన సముద్ర జిల్లా ప్రతినిధి రూ. 878.7 6లక్షలు డిపాజిట్లు సేకరించడం జరిగినదాన్ని రూ.606.28 లక్షలు అప్పులు ఇవ్వడం జరిగినదని మొదటి సంవత్సరంలోనే సొసైటీ రూ. 1,48,000 లాభము ఆర్జించడం జరిగినది తెలియజేసినారు గొలనుకొండ రాంబాబు చీఫ్ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ గారు మాట్లాడు బ్యాంకులకు దీటుగా అధునాతన టెక్నాలజీ సేవలు పార్టీ జిఎస్ నెట్ యూపీఎస్ ఇన్వార్డ్ ఏపీఐ సౌకర్యము కలుగ చేయుచున్నదని ఏటీఎం కార్డు క్యూఆర్ కోడ్ తీసుకురాగలమని తెలియజేశారు త్వరలోనే హైదరాబాదులో శాఖలో నెలకొల్పగలమని తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోతంశెట్టి రవీందర్, సోమ రాధా రామకృష్ణ,గందమల్ల ముత్యాలు, శ్రీమతి గొలను కొండ స్వప్న,దూసరి చంద్రశేఖర్,దొంతి రెడ్డి జగన్మోహన్ రెడ్డి,గోసుకొండ సంజీవరావు, చంద్రశేఖర్ మరియు మేనేజర్ గట్టు ప్రకాష్ పాల్గొన్నారు.



## సిసి కెమెరాలు వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

జనసముద్రం జిల్లా ప్రతినిధి బాహుపేట గ్రామంలో వాటర్ ప్లాంట్%ఉ% సిసి కెమెరాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో సీసీ కెమెరాలు,వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా నేర నియంత్రణ కు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు.ప్రజలుకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, డీసీపీ రజేష్ చంద్ర ,ఏసీపీ, సిఐ లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## లేడీస్ టాయిలెట్ లో దుండగుడు..దేహశుద్ది

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బస్టాండ్ లో శనివారం ఓ వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు.మహిళల మరుగుదొడ్ల స్లాబ్ పైకి ఎక్కి తొంగి చూశాడు.టాయిలెట్ కు వెల్లిన మహిళా కండక్టర్ అతడిని గమనించి,స్థానికులను అప్రమత్తం చేసింది.దుండగుడిని కిందకు లాగిన స్థానికులు దేహశుద్ది చేశారు.అనంతరం పోలీసులకు అప్పగించారు.



పాలజి శ్రీనివాస్



దుమ్మల్లా ఎల్లయ్య (రెడ్డి)

## గల్ఫ్ కార్మికుల రైతు భీమా దరఖాస్తులు కుటుంబీకుల ద్వారా స్వీకరించాలి.

జన్నారం జన సముద్రం న్యూస్: టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమన్న ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పరిధిలోని గ్రామాలలో కొత్తగా పట్టాలు పొందిన రైతులు గల్ఫ్ దేశం వెళ్లడం జరిగింది ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టి 28 జూలై వరక గడవు ప్రకటించారు గల్ఫ్ లో ఉన్న కార్మికులు దరఖాస్తు ఇవ్వడానికి రావాలంటే ఒక కార్మికునికి 50 నుండి 60 వేల రూపాయల ఖర్చు అవుతుంది కనుక వారి దరఖాస్తు వారి కుటుంబ సభ్యుల ద్వారా ఇవ్వడానికి రైతు వేదిక వద్దకు వెళితే తిరస్కరిస్తున్నారు ఈ విషయంపై టిజి డబ్లు డబ్లు సి జన్నారం మండల ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్ మండల జనరల్ సెక్రెటరీ దుమ్మల ఎల్లయ్య (రెడ్డి) %బ%స్పందిస్తూ గల్ఫ్ లో ఉన్న కార్మికుల రైతు బీమా దరఖాస్తులు తీసుకొని నిజమైన రైతులను గుర్తించి వారికి రైతు బీమా వర్తింపజేయాలని కోరారు ఇప్పటికే గల్ఫ్ కార్మికులు ఇప్పుడున్న ప్రభుత్వం గల్ఫ్ బోర్డు ప్రకటించ పోవడంతో నిరాశకు గురయ్యారు కనుక మండలంలోని అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఈ విషయంపై%ఉ% పునరాలోచన చేసి గల్ఫ్ లో ఉన్న రైతుల దరఖాస్తును వారి కుటుంబ సభ్యుల ద్వారా స్వీకరించాలని దరఖాస్తులు స్వీకరించకపోతే చాలామంది గల్ఫ్ కార్మికులు ఈ స్కీమును కోల్పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



## మాజీ జెడ్పిటిసి ని ఘనంగా సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

జన్నారం మండల విలేకరి జనసముద్రం న్యూస్ జులై 28

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు.ఆషాడ మాసం పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం జన్నారం పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాలలో వనభోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు కులస్తులు, వారి కుటుంబ సభ్యులు వన భోజనాలు చేశారు .తదానంతరం జన్నారం తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు.

## ఇలా ఇస్తే "అలా పంచుతారు" పేద ముస్లిం కుటుంబానికి సరి పడ దుస్తులు పంపిణి





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 28, మధిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర ) ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తూన్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం ద్వారా వివిధ దాతలు దయార్ద హృదయ%శీ%తో వితరణ చేసిన బట్టలను కడుపేద కుటుంబాలకు లంకా కొండయ్య తీరిక సమయంలో వారికీ అందజేస్తున్నారు. ఇందులో భాగంగా మధిర స్టేషన్ రోడ్లో అద్దె ఇంటిలో నివాసము ఉంటున్న దీర్ఘకాలిక అనారోగ్య%శీ% నుండి కోలుకుంటున్న పేద ముస్లిం కుటుంబానికి కొండయ్య చొరవతో ఒక సంవత్సరానికి సరిపడ దుస్తులు వారికీ ఆదివారం ఉదయం కొండయ్య గృహప్రాంగణంలో అందజేసినారు. ఈ కార్యక్రమం ఎక్కువ మొత్తంలో దుస్తులు అందజేసిన ప్రముఖ ఆర్య వైశ్య మిత్రులు లక్కీ టవర్స్ నివాసి చేడే కృష్ణ దంపతులు వితరణ చేసిన బట్టలు ఆ కుటుంబం నకు అందజేసినారు. అదే విధంగా పలువురు మధిర పట్టణ దాతలు ప్రముఖ కమ్మజన సంఘం సభ్యులు రైతు బిడ్డ లింగంపల్లి వెంకాయమ్మ లడక్ బజార్, మైలవరపు బాబు, విద్యాశాఖ విశ్రాంత యూడీసీ శర్మారావు దంపతులు, రాయపట్నం ప్రముఖ పురోహితులురాయప్రోలు కృష్ణ ప్రసాద్ ప్రముఖ న్యూస్ పత్రిక ఈనాడు రూరల్ జర్నలిస్ట్ నీరుకొండ మురళి తదితరులతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులు రైతు సోదరులు ఆర్య వైశ్య మిత్రులు ఏందరో ఈ బ్యాంక్ కు వితరణ చేయగా అనేక మంది పేద వారికి వీటిని అందిస్తున్నారు. కొండయ్య బృందం ఈ సందర్భంగా సమాజహిత కార్యక్రమంనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కొండ య్య తాను నిర్వహిస్తున్న లంకా సేవా ఫౌండేషన్ ద్వారా కృతజ్ఞత అభినందనలు తెలియ జేస్తున్నారు..



## ఆర్థికంగా చితికిపోయిన పేదలను ప్రభుత్వం ఆదుకోవాలి

జన్నారం మండలం విలేఖరి జన సముద్రం న్యూస్ జులై 28 ఆర్థికంగా చితికి పోయిన పేదలను ఆదుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యతని ఐద్వా మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్ అన్నారు.ఆదివారం జన్నారంలో ఆమె మాట్లాడుతూ కరోనా తదితర కారణాలతో చాలామంది కుటుంబ పెద్దలు కోల్పోవడంతో ఆర్థికంగా చితికి పోయారన్నారు. నిరుపేదలకు కూడా ఆసరా పెన్షన్లు రావడంలేదని దీంతో వారు ఇబ్బంది పడుతున్నారన్నారు .ప్రభుత్వం వారికి మొదటి ప్రాధాన్యత నిస్తూ పెన్షన్లు ఇవ్వాలని కోరారు.



## మైసమ్మ తల్లి దర్శించుకున్న చైర్మన్.

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

20వ వార్డు న్యూ కాలనీ (మన కాలనీ )లో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని (మైసమ్మ తల్లిని) దర్శించుకున్న భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మరియు, స్థానిక వార్డ్ కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్మోహన్ , వారిని శాలువా తో సన్మానించిన కాలనీ పెద్దలు, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత వెంటనే సర్దుబాటు చేయాలి

**ఉపాధ్యాయుల కొరత వల్ల తరగతులు ఎక్కువ ఉండటం వల్ల మిగతా విద్యార్థులకు సరి అయిన విద్యను అందించలేకపోతున్నాం.**

**పెండింగ్ డిఎల ను వెంటనే మంజూరు చేయాలి.**

జనసముద్రం న్యూస్ జూలై 27మహబూబాద్ జిల్లా బయ్యారం మండల సభ్యత్వంలో భాగంగా బయ్యారం మండలంలోని పాఠశాలలను జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి సందర్శించి లెఫ్ట్ ఓవర్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పెండింగ్ డిఎ లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఉపాధ్యాయుల శ్రేయస్ కోసం పాటుపడే సంఘం పిఆర్టియు సంఘమని 317 వలన నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలని కోరనైనది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాయత్రి సీనియర్ ఉపాధ్యాయులు పృథ్వీరాజ్ సుధాకర్ సార్ శ్రీనివాస్ సార్ రవి సార్ మోత్కూరి వెంకటేశ్వర్లు మారుపాక రమేష్ ప్రకాష్ రెడ్డి మహేష్ చంద్రశేఖర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## స్వర్ణగిరిలో భక్తుల సందడి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి సమీపంలో ఉన్న స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆరాయానికి చేరుకుని క్యూ లైన్ లో నిలబడి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.యాదగిరిగుట్టకు వచ్చిన భక్తులకు స్వర్ణగిరికి బస్సు సౌకర్యం ఉండడంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది.

## శిధిలావస్థకు చేరుకున్న గార్ల అంబేద్కర్ భవన్.

**మాజీ సర్పంచ్ మెయింటినెన్స్ చేస్తానని వడ్ల గోదాముగా మార్చుకొని ఉపయోగించుకొని వదిలేశాడు.**

**అంబేద్కర్ అంటే పుస్తకాలలో పేపర్లలో గొప్పగా చెప్పుకోవడమే తప్ప ఆచరణలో మాత్రం పాటించటం లేదు.**

### పట్టి పట్టినట్టుగా వ్యవహరిస్తున్న స్పెషల్ ఆఫీసర్



జనసముద్రం న్యూస్ జులై 27 మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో అంబేద్కర్ భవన్ పై నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అంబేద్కర్ ని దేవుడు ఇలా పూజించే ఈ రోజుల్లో అంబేద్కర్ అన్న అంబేద్కర్ భవనం అన్న నిర్లక్ష్యం వహిస్తున్న స్పెషల్ ఆఫీసర్ గార్ల అంబేద్కర్ భవనం, సుమారు 15 సంవత్స రాలు క్రితంనిర్మాణం చేసి నారు. అట్టి భవన నిర్మాణం మెయింటెనెన్స్ అంబేద్కర్ సంఘం మరియు గార్ల గ్రామపంచాయతీ తదితరులు కొన్ని రోజులుగా చేసి నారు. మీటింగ్లకు ఫంక్షన్లకు ఈ విధంగా చాలా ఉపయో గపడినది. ఈ మధ్యలో అంబేద్కర్ భవనపై అశ్రద్ధ చేసి పూర్తి శిధిలా వ్యవస్థకు చేర్చారు కావున సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ వర్గాలకు చెందిన ప్రజాసంఘాల వారు వెంటనే ఇట్టి భవన నిర్మాణాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేస్తారని ఎస్సీ బీసీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు వారు విజ్ఞప్తి చేస్తున్నారు.




## మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మార్కెట్ కి వచ్చే రైతాంగానికి అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో అందివచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతీ రైతు యొక్క సమస్యలు వింటూ వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయడంతో పాటు, ఎటువంటి భేషజాలు లేకుండా అందరి సలహాలు సూచనలు తీసుకుని మార్కెట్టును అభివృద్ధి విషయంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, ఎల్లాల ఆదిరెడ్డి, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టూరిజం హెూటల్ రూమ్ లను అందుబాటులోకి తెస్తాం

### -తెలంగాణ టూరిజం శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.28)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట టూరిజం హెూటల్లో 30రూములు ఉన్న కేవలం 15రూములు మాత్రమే వాడుకలో ఉన్నాయి.మిగతా 15 రూములను కూడా త్వరలోనే పూర్తిస్థాయిలో భక్తులకు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలంగాణ టూరిజం శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.ముందుగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని టూరిజం రూముల పనులను పర్యవేక్షించారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.28)జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కాదూరి అచ్చయ్య రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ రాబోయే కాలంలో మరింత బలంగా ఏర్పడాలని స్థానిక సంస్థల గురించి వివరిస్తూ ప్రతి గ్రామము నుండి ప్రజా ప్రతినిధిగా సర్పంచ్ గా,ఎంపీటీసీగా,జెడ్పిటిసిగా,వార్డు సభ్యులుగా గెలుపు లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.28)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,టీజీఎస్ఆర్టీసీ ఎండీ వి.సర్జనార్ వేర్వేరుగా కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో భాస్కరరావు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.

## 2024-25 సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభం

### కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

### డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్....చివరి తేదీ ఆగస్టు 18.



జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, జులై 28 :దూరవిద్య ద్వారా చదువుకోవాలనుకునే విద్యార్థులు డా. బి. ఆర్. అంబే ద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ బీ.ఏ,బీ.కాం,బీ.ఎస్సీ కోర్సు లలో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు పట్టణంలోని కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో ఆర్డినేటర్ నర్సింగు కోటయ్య తెలిపారు.బిఎస్సి లో ప్రవేశానికి ఇంటర్ సైన్సు మ్యాథ్స్ గ్రూపు అభ్యర్థులు అర్హులు పదవ తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు కూడా అర్హులే మరియు ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యార్హత కలిగిన వారు అర్హులని ఆయా కోర్సుల్లో చేరడానిక విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను. వెబ్ సైట్ (www.braouonline.in; www.braou.ac.in) లో పొందొచ్చని వెల్లడించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా ఆగష్టు 18వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్ లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే అధ్యయన కేంద్రం లోని మొబైల్ నంబర్ 7382929640 ను సంప్రదిం చొచ్చని సూచించారు.డిగ్రీ ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేక పోయిన వారు, 2015-16 విద్యాసంవత్సరం నుండి 2023-24 వరకు అడ్మిషన్ పొందిఉంటే నెట్ బ్యాంకింగ్, క్రెడిట్,డెబిట్ కార్డ్ లేదా తెలంగాణ రాష్ట్ర ఆన్ లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించొచ్చని వివరించారు. ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేది ఆగష్టు 18, 2024 అని తెలిపారు.

## రెవిన్యూ డిపార్ట్మెంట్ లో..? సీట్లో కూర్చొని డ్యూటీలు చేసుకోలేకున్నాం.. అంటున్న సిబ్బంది

**ఎలక్షన్ లో వినియోగించుకున్న వాహనాల వారికి, హెూటల్ వారికి, ఎలక్ట్రిషన్ వారికి, షామినార్ కుర్చీలు వారికి, అందులో పనిచేసిన వర్కర్స్ కి... ఇంతవరకు డబ్బులు చెల్లించలేదు**

**వీళ్లకు సమాధానం చెప్పడమే మా డ్యూటీ అయిపోయింది, మమలును రక్షించండి... అంటూ ఎలక్షన్ కమిషన్నర్ ని మరియు ఎమ్మార్వో వారిని ప్రాధేయపడుతున్న రెవెన్యూ డిపార్ట్మెంట్**










అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 28 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో 2024 ఏప్రిల్ లో జరిగిన ఎలక్షన్లకు రెవిన్యూ డిపార్ట్మెంట్ రైల్వే కోడూరు ఎమ్మార్వో మండల పరిధి నుంచి ఐదు మండలాలకు కాను... దాదాపుగా రెండు కోట్లు దాకా ఖర్చయిందని రెవెన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు చెప్పుకొస్తున్నారు... అందులోని వీఆర్వో నుండి డిటి వరకు బి ఎల్ ఓ లు కూడా ఇంచుమించుగా వెలులో నుండి లక్షల్లో తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టడం జరిగినది. ఈ విధంగా డబ్బులు ఎలక్షన్ ఖర్చులను. ఎమ్మార్వో శివరాం గారు బిల్లు శాంక్షన్ అయిన తర్వాత ఎవరు డబ్బులు వాళ్ళకి ఇస్తామని చెప్పడంతో.. వీఆర్వోల నుండి డీటీలు వరకు అన్నం పెట్టే హెూటల్ నుంచి. శ్యామినాలు యేసే వారి వరకు. మరియు వెహికల్స్ వారు, కరెంటు వాళ్ళు, మరియు వర్కర్స్ వారు, మరియు చెప్పుకుంటూ పోతూ ఉంటే చాలామంది ఇందులో పని చేశారు.. దాదాపుగా చాలా రోజులు వరకు పనిచేయడం జరిగినది, వీళ్ళ అందరి డబ్బులు ఇప్పుడు వరకు రైల్వేకోడూరు ఎమ్మార్వో శివరాం వారు కొద్దిపాటిగా చెల్లించి మిగతా డబ్బులు ఇవ్వడంలేదని ఒకరికొకరు చెప్పుకుంటూ ఉడటం జరుగుతున్నది. ఈ విషయం తెలిసిన ఎలక్షన్ కమిషనర్ లీలారాణి నాకు ఎటువంటి సంబంధం లేదు మొత్తం ఎమ్మార్వో వారిదే అంటూ చెప్పుకొస్తున్నారని రెవెన్యూ ఆఫీసుల్లో చెప్పుకోవడం జరుగుతున్నది.. దాదాపుగా ప్రతి ఆఫీసులో ఆర్ ఐ లు చాలా వరకు శ్రద్ధ తీసుకొని అనేక చోట్ల అప్పులు చేసి ఎలక్షన్ లో పనిచేసిన వారికి ఖర్చు పెట్టడం జరిగిందని.. అందువల్లనే ఎలక్షన్ లో పనిచేసిన ప్రతి ఒక్కరూ ఎలక్షన్ నీ సానుకూలంగా జరిగేటట్లుగా చేయడం జరిగినది అని.. వారు వీరు అనుకున్న మాట రైల్వే కోడూరు ఆర్ఐ ఒక్కడు మాత్రమే దాదాపుగా 25 లక్షల వరకు ఎలక్షన్లకు అప్పుచేసి ఖర్చు పెట్టాడని వినికిడి. ఈ విషయంపై ఆర్ ఐ కి ఎమ్మార్వో కు మధ్య విభేదాలు కూడా వచ్చినట్లు గుసగుసలు వినబడుతున్నది... కావున కలెక్టర్ వారు వీళ్ళపై దృష్టి ఉంచి ఎలక్షన్ ఖర్చు పెట్టిన అమౌంట్ ని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి అందజేపిస్తారని మీరు కలగచేసుకుని ఈ ఖర్చుపెట్టిన బిల్లుని పరిశీలించి ప్రభుత్వం ద్వారా ఎలక్షన్ చీఫ్ వారి నుంచి, వీలు పెట్టిన ఖర్చులు ఇప్పిస్తారని. ఎదురుచూస్తూ ఉన్నాము.. అంటూ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో వారు చెప్పుకొస్తున్నారు...

## రైతు, కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌పై సిఐటియు నిరసన

### జగదాంబ సెంటర్లో బడ్జెట్ ప్రతులను దగ్ధం



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,జూలై28, గ్రామీణ పేదలను, కార్మికులకు ద్రోహం చేసే విధంగా కేంద్ర బిజెపి బడ్జెట్ ఉందని సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి ఆర్.కె.ఎస్ .వి. కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.నాయనబాబులు తీవ్రంగా ఖండిరచారు. ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో జగదాంబ జంక్షన్‌లో సిఐటియు, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసారు.ఈ సందర్భంగా కుమార్, నాయనబాబులు మాట్లాడుతూ వ్యవసాయానికి, గ్రామీణ ప్రాంతాలకు మోడీ ప్రభుత్వం మరోసారి అన్యాయం చేసిందన్నారు. గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో కోత విధించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. వికసిత భారత్ అంటే పేదలకిచ్చే సబ్సిడీలు, బడ్జెట్ కోత విధించి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పించడం కాదని మోడీ ప్రభుత్వానికి చురకలంటించారు. 2024 సాధారణ ఎన్నికల్లో రైతులు, గ్రామీణ పేదలు, కార్మికులు బుద్ధిచెప్పినప్పటికీ మోడీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం సరైకాదన్నారు. బిజెపియేతర రాష్ట్రాలకే కాకుండా ఎన్‌డిఏ కూటమిలో ఉన్న రాష్ట్రాలకు సైతం తీవ్ర కోతలు విధించారన్నారు. మూడేళ్లుగా వరుసుగా వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్రం కోతల పెడుతోందని 2022%-%23 కన్నా ఈ బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీకి 35శాతం, ఆహార సబ్సిడీలో 25శాతం, ఉపాధి హామీ పథకానికి 20శాతం కోతలు విధించడాన్ని దుయ్యబట్టారు. తక్షణమే ఈ బడ్జెట్‌ను రివైజ్ చేసి 5వేల కోట్లు కేటాయించాలన్నారు. మరోవైపు వర్షాలు కారణంగా పంటలు నష్టపోయే రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. సోమనాధన్ సిఫార్సులను అమలుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శించారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నాకార రైతులను ఆదుకొనేలా బడ్జెట్ ఉండాలి తప్ప కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా ఉండకూడదన్నారు. అలాగే కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్‌కోడ్స్ రద్దుచేసి పాత కార్మికచట్టాలు యధావిధిగా అమలు చేయాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో మెర్జ్ చేస్తున్నట్లు ప్రకటన చేయాలని, సొంతగనులతో పాటు వర్కింగ్ క్యాపిటల్‌కు 5వేల కోట్లు తక్షణ సాయంగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, రాజు, విశాఖ జిల్లా నాయకులు ఎ.సీతాలక్ష్మి, పి.మణి, చంద్రశేఖర్, పి.వెంకటరావు, ఒమ్మి అప్పారావు, చంద్రమౌళి, నరేంద్ర కుమార్, దేముడునాయుడు, గనిశెట్టి సత్యన్నారాయణ, ఎం.రాంబాబు, పి.పైడిరాజు, ఆర్.లక్ష్మణమూర్తి, డి.కొండమ్మ, భారతి, శంకరరావు, బాబూరావులు పాల్గొన్నారు.

## రాబోయే పంచాయితీ ఎన్నికలకు సిద్ధం కావాలి

### బిజెపి కార్యకర్తలకు నాయకుల పిలుపు



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 28 :(కోహెడ ప్రసాద్ రావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ పంపిన అతిధి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం కు చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో ఈ ప్రాంత అభివృద్ధి గణనీయంగా జరుగుతుందని వక్తలు ఉద్ఘోధించారు. నియోజకవర్గ అభివృద్ధికి బండి సంజయ్ ద్వారా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి పనులను ముమ్మరం చేసేందుకు ప్రయత్నం జరుగుతుందని అన్నారు. అలాగే రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలని కార్యకర్తలకు నాయకులు సూచించారు. ఇప్పటినుండే గ్రామస్థాయిలో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బిజెపి పార్టీ నుండి పోటీ చేసే వారిని ప్రోత్సహించాలని గెలుపుకు సహకరించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టను సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలని అలాగే కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు జరిగిన కోహెడ మండలంలో కాషాయ జెండా ఎగిరేలా కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.సమావేశానికి ముందుగా శనిగరం గ్రామానికి చెందిన బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు గొంటి తిరుపతి ఆకస్మిక మృతికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం సమావేశం ప్రారంభమై ఎనిమిది ఎజెండా అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించి 8 తీర్మానం లు ఆమోదించారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు దేశ ప్రజల ఉద్దేశించి ప్రతినెలా చివరి వారంలో ప్రసాగించే 112.వ. మనకి బాత్ పోగ్రాం ల్యాప్ టాప్ ద్వారా లైవ్ లో పార్టీ శ్రేణులు అందరు వీక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం,తో పాటుగా మండల ప్రధానకార్యదర్శులు పిల్లి నర్సయ్య గౌడ్, జాలిగం రమేష్, బిజెవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి కర్ణకంటి నరేష్, వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు కక్కర్ల దామోదర్ గౌడ్, దావా శేఖర్,కంది సత్యనారాయణ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, మ్యాకాల సురేందర్ రెడ్డి, బండ జగన్ యాదవ్, చేను తిరుపతి, పొన్నాల శంకర్, కొండబత్తిని సతీష్, ఖమ్మం సతీష్, బొమ్మగాని శివకుమార్ గౌడ్, అన్నాడి లక్ష్మారెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బినావేని లక్ష్మణ్, కే. రాజేందర్ రెడ్డి, పెర్యాల సాగర్ రావు, సామాల గిరిధర్, వేముల రమేష్, మోడీ లక్ష్మయ్య, మామిడి కరుణాకర్ గౌడ్, నరాల శ్రీకాంత్, సింగిరెడ్డి పవన్ రెడ్డి, బండ సుమన్ యాదవ్, ముంజ సాగర్ గౌడ్, ఉత్తునూరు శ్రీకాంత్, మాటేటి వేణు, గుంటిపల్లి సుధాకర్, కోమిరె రామస్వామి, పాలకొండ సాగర్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, విశ్వనాథం రాజయ్య, నాగు అజయ్, బత్తిని రమేష్ గౌడ్, అలెటి కిష్టారెడ్డి, కెడికే కిష్టారెడ్డి, పుల్లూరి నవీన్ చారి, మంద మదుకర్, దానవేని రమేష్,పిడిశెట్టి తిరుపతి, ఎదులపురం రాజు చారి, మారుపాక రాజు,మారెల్లి కరుణాకర్, చిగురు సంజీవరెడ్డి, ఎడమల రాజు, జాగిరి పర్శరాములు గౌడ్, పొన్నాల సాగర్, అందవేని రాములు, కోనేటి సతీష్, ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, జేరిపోతుల సంజీవ్, జడగల రాజు, కే. సంజీవరెడ్డి, పెరుగు సంజీవరెడ్డి, కే. నర్సింహారెడ్డి, రావుల రాజిరెడ్డి, కే. నరేష్, రాజు, సుధాకర్ రెడ్డి, వి. రాజయ్య, అన్నాడి రాజిరెడ్డి, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,పవన్ రెడ్డి, జి. అంకుష్, నాగవేల్లి వెంకటేష్, వి. ప్రసాద్, మౌటం రాజు, భాస్కర్, రామంచ అరుణ్ రెడ్డి, చేను దుర్గేశం, సుంకరి రవి, కోనేటి రమేష్, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

## ఘనంగా సరస్వతీ మహా యజ్ఞం

### గౌరీభట్ల నాగరాజు శర్మ సంతోషి దంపతుల చే నిర్వహణ

### అనంతసాగర క్షేత్రంలో భక్తుల సందడి



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 28: (కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా అనంతసాగర్ సరస్వతీ క్షేత్రంలో ఆదివారం సరస్వతీ మహా యజ్ఞం అత్యంత వైభవోపేతముగా జరిగింది. సిద్దిపేట పట్టడానికి చెందిన గౌరీభట్ల నాగరాజు శర్మ సంతోషి దంపతులచే సరస్వతీ మహా యజ్ఞం నిర్వహించారు. అనంతసాగర్ లోని సరస్వతీ క్షేత్రంలో 493 సరస్వతీ మహా యజ్ఞం అత్యంత వైభవపీతముగా భక్తిశ్రద్ధలచే నిర్వహించారు. సరస్వతి క్షేత్ర నిర్మాత అష్టకాల నృసింహరామ శర్మ సంకల్పము మేరకు ప్రతినెల ఏదో ఒక చోట ఈ యజ్ఞం నిర్వహించడం జరుగుతుంది. దేశములోని వివిధ పుణ్యక్షేత్రాలతో పాటు పలు ప్రాంతాల్లో ఈ యాగాన్ని నిర్వహించామని తిరిగి ఫిబ్రవరిలో జరిగే 500 మహా యజ్ఞాన్ని అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తామని క్షేత్ర ధర్మాధికా రి అష్టకాల విద్యా మనోహర శర్మ వెల్లడించారు. సరస్వతి యాగం నిర్వహించిన తర్వాత జరిగిన భక్తుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రతి సరస్వతి మహా యజ్ఞాన్ని కొనసాగిస్తామని అన్నారు. అంతకముందు సరస్వతి క్షేత్రంలో క్షేత్ర ధర్మాధికారి అష్టకాల విద్యా మనోహర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు బంధుగుల నరసింహారావు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకుగా ను వేద పండితులు, బ్రాహ్మణ కుటుంబ బాంధవులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.



## మసీదుల అభివృద్ధికి తోడ్పడుతాం పరిటాల సునీత

జన సముద్రం న్యూస్,28జూలై,అనంతపురం.కళ్యాణ్ దుర్గం రోడ్డు లో గల తారా మస్జిద్ మత పెద్దలు మరియు కమిటీ సభ్యులు రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ అక్క గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిడుతూరి హరీష్ రెడ్డి , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## శ్రీనివాస చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని శ్రీనివాస్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నీలిమ హాస్పిటల్ హైదరాబాద్ వారీ సౌజన్యం తో ఉచిత హెల్త్ క్యాంప్ 19వ వార్డులో నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిభిరం డాక్టర్స్ పాల్గొని వార్డు ప్రజలకు షుగర్, బిపి థైరాయిడ్ వ్యాధులకు ఇతర వ్యాధులకు సంబందించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రమోద్ కుమార్,వార్డు కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ,శ్రీనివాస్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎం డి. తాడూరి నరోత్తమ్,మాజీ కౌన్సిలర్ తాడురి బిక్షపతి,తాడురి నరసింహ,తాడురి కిష్టయ్య,తాడూరి చంద్రయ్య,తాడూరి మల్లేష్,చిన్నగారి నరసింహ,చిన్నగారి బలరాం రమేష్,దాసరి కుమార్,నరాల శంకర్,నరాల పాండు,ఎంకే శ్రీధర్,బాల్ శంకర్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఆల్ రాయాన్ టూర్స్ వారి అద్వర్యం లో హజ్ ఉమ్రా యాత్ర అవగాహనా సదస్సు

జనసముద్రం న్యూస్, జూలై 29 :అనంతపురం అర్బన్ జిల్లా నుండి ఉమ్రా యాత్ర కి వెళు న్న హాజీ లకు వారితో ప్రత్యేక ప్రార్థనలు దువా ను మరియు సూచనలు గుర్తిస్తూ అవగాహనా సదస్సు ను స్థానిక అజాద్ ఫన్షన్ హాల్ లో ఏర్పాటు చేయటం జరిగింది, ముఖ్యం గా ఉమ్రా యాత్ర కు వెళ్తున్న వారికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తు కే ఎం షకీల్ షఫీ గారి చేతులమీదుగా యత్రికులకు బ్యాగులను అందజేస్తు వారు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ యాత్ర ను పూర్తి చేయాలని కోరారు, హజ్ యాత్ర అత్యంత పవిత్రమైనది కొనియాడారు, యాత్ర లో భాగం గా మక్కా మరియు మదీనాను సందర్శించడం అత్యంత పుణ్య కార్యమని తెలియజేశారు. ఉమ్రా కు వెల్లె వారికి ఈ అవకాశం ఎంతో ఉన్నతమైనదని తెలిపారు ఉమ్రా యత్రికులతో రాష్ట్రం కోసం జిల్లా మరియు నగరం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మౌలానా ఖాజీ జహిద్ హుస్సేన్,ఇంతియాజ్,అంజాద్ ఖాన్ ,జీలన, షౌకత్ ఖాన్,బాషా,షైక్ నూర్, బాబాజీ,అసిఫ్, అబుసలహా,ఖాజా,రహంతుల్లా,శేక్షావలి తదితరులు పాల్గొన్నారులి

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేత



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 28

ద్వారకాతిరుమలజిప్రముఖ్య పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి శాశ్వత అన్నదానం ప్రసాదం కి దాతలు విరాళం అందించారు గుంటూరుకు చెందిన ఆలపాటి వెంకట రత్నం శివ నాగేంద్ర వారి పేరున ప్రతిరోజు అన్న ప్రసాదం వితరణ చేయాలని కోరుతూ ( రూ5 లక్షల )డిడిని ఆలయం ఈవో త్రినాధరావుకి అందజేశారు,వీరికి దేవస్థానం అధికారులు స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.





## జయవర్ధన్ మృత దేహం దొరికింది కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు-కుటుంబం

జన సముద్రం న్యూస్ తేదీ 28అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జి డి. ఎం కె స్వామీకొయ్యూరుమండలం లో పి. మా క వరం సమీపములో ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కలక్టర్ఆదేశాల మేరకే 2వ రోజున మృత దేహం దొరికింది.

# నవాబుపేటలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

### ఆదర్శంగా నిలుస్తున్న రెడ్డి సంఘం సభ్యులు..

### పెద్ద ఎత్తున హాజరైన బంధుమిత్రులు..



చిగురుమామిడి జన సముద్రం న్యూస్ జులై 28:సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనాలు తీసుకొని డప్పు చప్పుళ్ళు,శివ సత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రతి రెండు ఏళ్లకోసారి పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహిస్తున్నామని,భవిష్యత్తులో మరింత ఐక్యతతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ నవాబుపేట రెడ్డి సంఘం ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు.ఈ బోనాల కార్యక్రమంలో రెడ్డి సంఘం బంధువులు పెద్ద ఎత్తున సంతోషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాంతాల రామ్ రెడ్డి,కార్యదర్శి కాంతాల అజేందర్ రెడ్డి,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు ఇనుగాల ఐలు రెడ్డి, కూతురు నరసింహారెడ్డి, ఇనుగాల మోహన్ రెడ్డి,సంధి రామ్ రెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి, కాంతాల వెంకట్రాంరెడ్డి, దేవసాని సంపత్ రెడ్డి, కిష్టారెడ్డి,పింగిలి నరేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు మంకు శ్రీనివాస్ రెడ్డి, కాంతాల మహిపాల్ రెడ్డి, కూతురు చిన్న వెంకటరెడ్డి, కూతురు శ్రీపతి రెడ్డి, సంఘం సభ్యులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కాంతాల కొండల్ రెడ్డి,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి, కాంతాల తిరుపతిరెడ్డి,కాంతాల లక్ష్మారెడ్డి,కూతురు అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మధిర పర్యటన లో భాగంగా వివిధ కార్యక్రమలలో పాల్గొన్నబిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 28,మధిర బీజేపీ పార్టీ కార్యాలయంలో ,ప్రియత మా ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి 112 వ ఎపిసోడ్, లైవ్,మాన్ కి బాత్, ( మనసులో మాట )లి కార్యక్రమన్ని బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి విక్షించారు.తదుపరి ఈ సందర్బంగా తెలంగాణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినారు.స్థానిక ఎన్నికలపై ప్రతి కార్యకర్త, నాయకులు గ్రామాలలో సిద్ధం కావాలని సూచించారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలునిచ్చారు.అనంతరం ఇటీవల అనారోగ్యం తో అకాల మరణం చెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం కుటుంబ సభ్యులను సహచర బిజెపి నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం మధిర మున్సిపాలిటీ 22 వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ గారు అస్వస్థకు గురై విశ్రాంతి పొందు తున్న వారిని వారి తనయుడు కట్ట పూర్ణ గారి ఇంటి దగ్గర పరామర్శించటం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, యస్ సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పుప్పాల చంద్ర మౌళి, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కుక్కల రాము,మాజీ మండల అధ్యక్షులు బాడిశ అర్జునరావు,బీజేపీ జిల్లా నాయకులు వెంకట్, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్లపల్లి మోహన్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు మాదిరాజు సాయిరాం,శంకర్, దాసు, గోస్, ఖాజామియా, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ లఘు చిత్ర అవార్డ్ పొందిన బృందానికి సత్కారం



జన సముద్రం న్యూస్,28జూలై,అనంతపురం. లఘు చిత్రాల ద్వారా సామాజిక సందేశం అందించడం అభినందనీయమని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది యస్. అబ్దుల్ రసూల్ తెలిపారు.అనంతపురం కళాకారులు రూపొందించిన "ఆర్టీఐ" ద పవర్ ఆఫ్ కామన్ మ్యాన్ లఘు చిత్రం ఇటీవల హైదరాబాద్ లోని దాశరథి ఫిలిం ఇన్స్టిట్యూట్ బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డు పొందిన సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవ సంస్థ, ఎన్.కె.సి. సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్స్ హోం నందు అభినందన సభ నిర్వహించారు. ముందుగా షార్ట్ ఫిలిమ్ ను ప్రదర్శించారు. ఈ అభినందన సభకు తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు, వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో రాష్ట్ర, జాతీయస్థాయి కళాకారులు ఉండడం గర్వకారణం అన్నారు.ముఖ్య అతిథి ఎస్ అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ, పరిపాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారితనం కోసం 2005లో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారన్నారు. ఇంత గొప్ప చట్టం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం గొప్పతనం గురించి ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా సందేశాత్మక లఘు చిత్రాన్ని రూపొందించిన చిత్ర బృందాన్ని అభినందించారు.అనంతరం ఆర్టీఐ చిత్ర బృందం దర్శకుడు తరిమెల రాజు, నిర్మాత జంగం శ్రీనివాసులు, డి.ఓ.పి. పవన్ లింగాల, నటీనటులు కె.పి.రాజు, పుష్ప, బి.సుధాకర్ రాజు, సాకే సుధాకర్ లను నిర్వాహకులు, ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఎన్.కే.సి సేవాసమితి వ్యవస్థాపకులు ఎన్. కమలనాథ్, ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ఫిల్మ్ సొసైటీ రషీద్ బాషా, అనంతపురము మాస పత్రిక సంపాదకులు తోట నాగరాజు ,బయపారెడ్డి, మధురశ్రీ,మస్థానప్ప,తదితరులు పాల్గొన్నారు





## భక్తులతో పోటెత్తిన ఏడుపాయల దేవస్థానం

### ఆషాడ మాసంలో అమ్మవారికి విశిష్ట అలంకరణ

### వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

జనసముద్రం న్యూస్, జూలై 28 (పాపన్నపేట ) మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగింది అనంతరం భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన ఏడుపాయల వన దుర్గమ్మకు వివిధ రూపాల్లో మొక్కలు చెల్లించుకున్నారు అనంతరం అమ్మవారి దర్శనానికి సుమారు గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు అనంతరం భక్తులకు ఆలయ పూజారి తీర్థప్రసాదాలు అందజేశారు అమ్మవారిని దర్శించుకునేందుకు పోరుగు రాష్ట్రాలైనటువంటి మహారాష్ట్ర , కర్ణాటక,సోలాపూర్, హైదరాబాద్ నుండే కాక మరియు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా రావడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏడుపాయల సిబ్బంది ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్ఐ నేతృత్వంలో గడ్డి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల ఈవో, మరియు ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, ఏడుపాయల పాలకమండలి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఎల్కతుర్తి జులై 28 జన సముద్రం న్యూస్

హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎల్కతుర్తి మండల యూత్ అధ్యక్షులు ప్రస్తుత గోపాల్ పూర్ శివాలయం పూజారీ శ్రీరామోజు శ్యామ్ సుందర్ తల్లీ రంగమ్మ మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించినటువంటి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం నింపాలని ఈ సందర్భంగా వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండాల తిరుపతి సీనియర్ నాయకులు శ్రీపతి మధుకర్ గౌడ్. రవి ప్రసాద్ మొదలాగు కార్యకర్తల పాల్గొని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు



## అడిగొప్పల నుండి తిరుపతి దేవస్థానం కి పాదయాత్ర ప్రారంభించిన టీడీపీ శ్రేణులు

జనసముద్రంన్యూస్, జులై 28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.

ఆంధ్ర రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినందుకు మరియు నరసరావుపేట పార్లమెంట్ ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గం నుండి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి భారీ మెజార్టీలతో గెలవడం తో మండలంలోని అడిగొప్పల గ్రామం నుంచి మొక్కు చెల్లించటానికి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు కాలినడకన పాదయాత్రగా బయలుదేరిన తెలుగుదేశం పార్టీ శ్రేణులను గుత్తికొండ దగ్గర టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.